


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 19 డిసెంబర్ 2024 4 పేజీలు




# వణికిస్తున్న చలి భయం గుప్పిట్లో గ్రామాలు





## - తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
## - ముందస్తుగా చలి తీవ్రత
## - వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

2లో

సూర్య నిజామాబాద్ ప్రతినిధి


రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతూ ఉండడంతో, పల్లెల్లో చలి తీవ్రత పెరిగి వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది నవంబర్ చివరి వారంలోనే చలి తీవ్రత పెరగడంతో ప్రజలు బిక్కుబిక్కుమం టున్నారు. గత వారం రోజుల నుండి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. వారంరోజులుగా పగలు కూడా చలి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రతతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. యువత సైతం చలికి వణికిపోతున్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

సూర్య కామారెడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ డిమాండ్ చేశారు. మొదటగా కామారెడ్డి పట్టణానికి వచ్చినటువంటి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బుధవారం సంఘీభావం తెలిపి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు . ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారన్నారు. వారిని రెగ్యులరైస్ చేయండి లేదంటే పే స్కేల్ అమలు చేయాలని కోరారు. లేదా ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటు వంటి అన్ని వసతులు కల్పించాలన్నారు. వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింప జేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి



### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య, కామారెడ్డి బ్యూరో

ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామా రెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ళ సర్వే కు సంబంధించిన యాప్ లో లబ్ధిదారురాలు యొక్క సమాచారం, ప్రస్తుతం ఇంట్లో (మిగతా 2లో)

## బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య, కామారెడ్డి బ్యూరో

బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని (మిగతా 2లో)



# వణికిస్తున్న చలి.. భయం గుప్పిట్లో గ్రామాలు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

మొన్నటి వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉండగా వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరోవైపు మంచు కమ్మేస్తోంది రాత్రి 10 గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుంది. మంచు కారణంగా వాహనచోదకులు ప్రయాణానికి ఇబ్బందులు ఎదుర్కొని ప్రమాదాలకు గురవుతున్నారు. చలికి భయపడి సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.రైతులు పొలం పనులకు వెళ్లడానికి సైతం వెనుకాడుతున్నారు. గ్రామాలలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు కట్టెలు వినియోగించి మంటలు కాస్తున్నారు. మరికొందరు ఉన్ని స్వెటర్లు ధరిస్తూ చలి తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు.

**- వృద్ధులకు, చిన్న పిల్లలకు ఇబ్బందులు.**

ఉష్ణోగ్రతలు తగ్గడంతో వృద్ధులు చిన్నారులు వ్యాధుల బారినపడి ఆస్పత్రి పాలవుతున్నారు. జలుబు దగ్గు గొంతునొప్పి జ్వరం సమస్యలు పెరిగి పోతున్నాయి. మధుమేహం, థైరాయిడ్ ఉన్న వారికి ఇది పరీక్ష కాలమేనని జాగ్రత్తగా ఉండాలని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఏడాది కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. వృద్ధులు, పిల్లలు ఇళ్ల నుంచి బయటకు వెళ్ళవద్దన్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు.**

వైద్యులు సూచించే జాగ్రత్తలు తీసుకోవాలి. విటమిన్ ఈ సమృద్ధిగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా చర్మం మృదు వుగా కాంతి వంతంగా ఉంటుంది. రాత్రి పూట అవసరం లేనపుడు బయటకు వెళ్లడం మంచిది కాదు. హైపోథెర్మియా వచ్చే ప్రమాదా లు ఉంటాయి. చలి పెరుగు తుండటం తో చలి జ్వరం, దగ్గు జలుబు లాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా చిన్న పిల్లలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. పెద్దలు ప్రత్యేకంగా వృద్ధులు, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు చలి నుంచి రక్షణ పొందేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి.

# జిల్లాలోని గ్రంధాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తా.

## - జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

**సూర్య , నాగిరెడ్డి పేట్**

జిల్లాలోని గ్రంధాలయాలను అభివృద్ధి పర్చడమే తన ధ్యేయమని, గ్రంధాలయాల కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. బుదవారం నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గ్రంధాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన చంద్రకాంత్ రెడ్డి మొట్టమొద టిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా చైర్మన్ ను మండల కాంగ్రెస్ నాయకులు శాలువలతో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ నాగిరెడ్డి పేట శాఖ గ్రంధాలయానికి సొంత భవనం లేనందున, మండల ప్రతినిధుల సహాయ సహకారాలతో ఈ గ్రంధాలయానికి భవన నిర్మాణానికి కృషి చేస్తాని , ఈగ్రంధాలయాన్ని డిజిటల్ గ్రంధాలయంగా



అభివృద్ధి పరుస్తామన్నారు.దాతల నుంచి విరాళాలు సేకరించైనా ఈ గ్రంధాలయానికి నూతన భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2 కోట్ల 45 లక్షల రూపాయల గ్రంధాలయ పన్ను బకాయిలు రావల్సి ఉన్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో 80 లక్షల రూపాయల లైబ్రరీ పన్నుల వసూళ్ల లక్ష్యం ఉన్నట్టు తెలిపారు. జిల్లాలో 19 శాఖ గ్రంధాలయాలు ఉండగా అందులో 14 గ్రంధాలయాలకు సొంత భవనాలు ఉన్నాయని, 5 గ్రంధాలయాలకు సొంత భవనాలు లేవన్నారు.జిల్లాలో నాగిరెడ్డిపేట, గాంధారి, బాన్సువాడ, బీర్కూర్ ,మాచారెడ్డి , మండల కేంద్రాల్లోని గ్రంధాలయాలకు స్వంత భవనాలు లేవని ఆయన తెలిపారు. జిల్లాలో లైబ్రరీయన్ ల కొరత తీవ్రంగా ఉందన్నారు. జిల్లాలో 22 మంది లైబ్రరీయన్ పోస్టులు ఉండగా అందులో ఐదుగురు లైబ్రరీయన్ లు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఉన్న ఐదుగురు లైబ్రరీయన్లకే ఇతర గ్రంధాలయాలకు ఇంచార్జీ బాధ్యతలను అప్పగించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజ్ దాస్,ఎంపీడీవో ప్రభాకర్ చారి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, విఠల్ రెడ్డి, లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్, సురేందర్ గౌడ్ , కిష్టయ్య, నర్సింహారెడ్డి,ఫారూక్, వెంకయ్య, లైబ్రరీయన్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే... బీబీపేట మండలంలోని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతరి రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి రమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రోటోకాల్ కోసం పాకలాడుతున్న మీరు కామారెడ్డి లోని ఏ పాలిమేరలోనైనా ఒక్క లక్ష రూపాయల అభివృద్ధి పనులు ఏమైనా చేశారా కేంద్ర ప్రభుత్వం నుండి ఏమైనా నిధులు తెచ్చి ఏ అభివృద్ధి పనులకు



ఉపయోగించారో తెలపాలని పేపర్లో టీవీలలో వివేకంగా మాట్లాడినట్టు నటించే మీరు తెరచాటు న ఎన్నికలకు ముందుగా దొంగ హామీలు ఇచ్చి రైతు కల్లాలు ఏమైనవి గ్రామాల లో మురికి కాలువ నిర్మాణం ఎందుకు చేపట్టలేదు ప్రాణ హిత చేవెళ్ల 20 21వ ప్యాకేజీ పై ఎందుకు అసెంబ్లీలో మాట్లాడ లేదు నీ ప్రోటోకాల్ అంశం పై మాట్లాడుతున్నావు కానీ కేంద్రం నుండి నిధులు తేవడం కోసం ఎందుకు మాట్లాడతలేవు అని కామారెడ్డి ఎమ్మెల్యే నువ్వు సూటిగా ప్రశ్నించారు.నీకు చర్చకు దమ్ముంటే బీబీపేట బస్టాండ్ సమీపంలో గల గాంధీ విగ్రహం వద్దకు వచ్చి ఏ అభివృద్ధి పనులు చేశావో వివరించాలని కాంగ్రెస్ మండల పక్షాన డిమాండ్ చేశారు.వివరాలు తెలపకపోతే రాజీ నామా చేసి కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల అభివృద్ధి కోసం తక్షణమే రాజీనామా చేసి ఉపఎన్నిక వచ్చే విధంగా. ఎమ్మెల్యే రమణా రెడ్డి నివేదిక తయారు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పక్షాన సూచన చేశారు.లేని పక్షంలో మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాయకత్వంలో తెస్తున్న నిధులకు సహకరించి తనతో అభివృద్ధి పథంలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా గౌడ్ ఏఎంసీ చైర్మన్ రాజు, మైనార్టీ నాయకులు సలీం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తయ్య ఆసిఫుద్దీన్ పరశురాములు డైరెక్టర్ రమేష్ యూత్ నాయకులు మహేష్ సత్యనారాయణ బాబా పర్శా గౌడ్ రవి తదితరులు ఉన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి

## - విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు చెకుముకి పోటీలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి రావడంతో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని తన చాంబర్ లో విద్యార్థులను అభినందించారు. అదిలాబాద్ జిల్లాలోని జన విజ్ఞాన వేదికలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో కామారెడ్డి జిల్లాకు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి తీసుకువచ్చి అద్భుత ప్రతిభ కనబరచిన లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాహుల్, రెహమాన్,ముఖీష్ లను ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ అధికారి దయనంద్,డీఈఓ రాజు, ఆర్‌ఎల్సి కిరణ్ గౌడ్,పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు,సమన్వయకర్త రాయ గోపాల్,గైడ్ టీచర్ మల్లేష్,లింగం,వార్డెన్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న ఫోటో, భూముల వివరాలు, కుటుంబ వివరాలు, వితంతువులు, దివ్యాంగులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ 20 నుండి 30 ఇండ్ల వరకు సర్వే చేయాలని తెలిపారు. సర్వే పనులను వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలను వచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని, లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డి. పి. ఎం. రవీందర్ పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం గ్రామ అభివృద్ధి కమిటీ వెల్లడి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని దేవుని పల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవాలను డిసెంబర్ 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గూడెల్లి గంగారం బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ నెల 21న మైలపోలు కార్యక్రమం, 22వ తేదీన గ్రామదేవతలకు కొబ్బరికాయలు కొట్టుట, 23వ తేదీ ఉదయం ఐదు గంటలకు అగ్ని గుండాలు 10 గంటలకు అఖండ దీపారాధన, గణపతి గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహావచనం, 11గం.లకు మల్లికార్జునస్వామి కళ్యాణం, 24న ఉదయం 8గంటలకు బోనాల ఊరేగింపు, ఒడిబియ్యం సాయంత్రం నాలుగు గంటలకు ఎడ్లబండ్ల ప్రదర్శన, 25న ఉదయం చక్రతీర్థం, మధ్యాహ్నం %6.%12గం.లకు అన్నదాన కార్యక్రమ నిర్వహిస్తామని అన్నారు. అదే రోజు సాయంత్రం మల్లికార్జున స్వామి నాగవల్లి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ మల్లికార్జున స్వామి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులకు, గ్రామ పెద్దలకు ఆహ్వాన పత్రికలు అందించి కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని అన్నారు.ఇటీవలే మల్లికార్జున స్వామి కృపతో పేద, మధ్యతరగతి ప్రజల కోసం మల్లికార్జున స్వామి కళ్యాణ మండపం నూతన భవన నిర్మాణం చేపడుతున్నందున దాతలు సైతం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు వంగ రాహుల్ కుమార్, నిట్టు లింగారావు, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్, కోశాధికారి నాగళ్ళ స్వామిమౌని, విడిసి ప్రతినిధులు శ్రీను,రాజేందర్,నరేష్,రమేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. బుధవారం మండలంలోని కొయ్యగుండు తండా, లింగంపల్లి ఖుర్దు,రాంపూర్,జల్దిపల్లి, భవానిపేట్,మెంగారం,గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు చేపట్టుతున్న సర్వేను ఎంపిఓ మలహరి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలని వారికి సూచించారు.



# రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 10.000రూపాయలు ఇవ్వాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి**




మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవేతనం గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని ఎన్నికలు హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 10000 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా మధ్యనబోజ న కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మేనో పెండింగ్లో ఉన్నాయి నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారు అప్పుల పాలవుతున్నారు తెచ్చిన అప్పులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో చేసిన వాటికి బిల్లు రాలేదు పైగా రాగి జావా పోయారని బిల్లు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు వెంటనే బిల్లు విడుదల చేయాలనీ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి పెరిగిన ధరలకు అనుకూలంగా కొన్ని జిల్లాల్లో మండలంలో మాత్రం ఇస్తున్నారు అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదు కొన్ని జిల్లాలలో అమలు జరగడం లేదు ధరలు ఆకాశం ఆకాశాన్ని అంటుతున్నాయి పెరుగుదలను పిల్లలకు ఇచ్చే మెనూ చార్జర్ పెంచడం లేదు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు కేటాయించిన బడ్జెట్ పాత మీనాకే సరిపోవడం లేదు మినియో చార్జీలు పెంచాలని కార్మికుల పెన్నిధితారు వెంటనే విడుదల చేసి కార్మిక కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలి పెండింగ్లో ఉన్న గుడ్ల బిల్లు వెంటనే చెల్లించాలి లేనియెడల 19. 20 డిసెంబర్ రెండు రోజుల నిరాహారదీక్ష చేస్తామని పెరిగిన ధరలకు అనుగుణ పిల్లలకు ఇచ్చే మినిచార్లు పెంచాలి పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలి ఎన్నికలు వచ్చినాయి ప్రకారం ?10,000 వేతన అమలు చేయాలి అవసరమైన గ్యాస్ను సరిపడా చేయాలి గుర్తింపు కార్డులను ప్రభుత్వమే ఇవ్వాలి యూనిఫాం సామాజిక భద్రత కల్పించాలి మధ్యాహ్న భోజన కార్మికులకు అక్షయపాత్రలకు సంస్థలు ఇవ్వద్దు pf.esi సౌకర్యం కల్పించాలి ఎలాంటి షర్తులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలి పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం( పి ఎస్ ఎం ఎస్) ద్వారా బిల్లు జీతాలు చెల్లించాలి లేనిపక్షంలో ఈ ప్రభుత్వంపై పోరాటం చేయవలసిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు మధ్యాహ్న భోజన జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ వెంకటేష్ మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సర్వసతి సోమలింగ సరస్వతి వనజ దుర్గయ్య రాజమణి ప్రభు శ్రీనివాస్ భాస్కర్ షబ్బీర్ రామచంద్రం కాశిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు తీసుకున్న ఒలింపిక్ సంఘ బాద్యులను సన్మానించిన జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు

**సూర్య ఇందూరు**



బుధవారం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియం లోని ఒలింపిక్ భవనం లో నూతనంగా ఎంపికయినా రాష్ట్ర ఒలింపిక్ సంఘము అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి మరియు కోశాధికారి సతీష్ గౌడ్ లను నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి పూల గుచ్చము ఇచ్చి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శి ని మరియు కోశాధికారి ని సన్మానిచడం జరిగిందని, క్రీడాలా అభివృద్ధి కీ కృషి చేయాలని జిల్లా మరియు నియోజక వర్గ పరిధిలో అన్ని సౌకర్యాలతో స్టేడియయాలు నిర్మించాలని, జిల్లా కేంద్రాలలో కోచ్ లను భర్తీ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టర్ మైదానాని తొందరగా నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లో క్రీడాలకు సరైన సౌకా ర్యలు లెక్కున్న అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రానిస్తారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్,తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్,జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన మండల పరిషత్ అధికారి

**సూర్య బీర్కూరు**



మండలం తో పాటు వివిధ గ్రామాలలో జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్ బుధవారం రోజు పరిశీలించారు. బీర్కూర్ మండలంలోని బీర్కూర్ గ్రామం, అన్నారం, రైతు నగర్, వీరాపూర్, కిష్టాపూర్, తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆయా గ్రామాల అధికారుల తో సర్వేను పరిశీలించారు. ఎటువంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగారాం, ఎంపీ ఓ మెహబూబ్ ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పది వేల జరిమానా విధించిన తహశీల్దార్

**సూర్య మాక్లూర్**

మండలంలోని గుంజిలి గ్రామానికి చెందిన వ్యక్తి కొంతకాలంగా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం ట్రాక్టరును రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.ట్రాక్టర్ రెండు రోజులుగా మాక్లూర్ ఠాణాలో ఉండగా తహశీల్దార్ ఆకుల శేఖర్ బుధవారం 10 వేల జరిమానా విధించారు.మూడవ సారి ట్రాక్టర్ దొరికితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు.అక్రమంగా ఇసుక,మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శేఖర్ తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి

- గ్రాడ్యుయేట్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ
- 9రోజు నిరసన దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి

**సూర్య కామారెడ్డి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టవద్దత కల్పించాలని గ్రాడ్యుయేట్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం కామారెడ్డిలో సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారని వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలని వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. 2023లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



మత్తు పదార్థాలపై విద్యార్థులకు బుధవారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.మండలంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఆంటీ నార్కోటిక్ బ్యూరో ,స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకం,నిషేధం గుర్చి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ పూర్ణేశ్వర్,స్థానిక ఎస్ఐ రాజశేఖర్,పోలీసు సిబ్బంది,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య రెంజల్**



గ్రామాలలో చేపట్టే ఇందిరమ్మ గృహాల సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలో ఇందిరమ్మ గృహాల సర్వేను చేపడుతున్న తీరును పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఇందిరమ్మ గృహాల కేటాయింపులో గ్రామస్థాయిలో ఉండే వారి యొక్క నివేదిక సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి సర్వేలో వారి యొక్క పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గౌడ సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తా

**- జై గౌడ ఉద్యమం నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు తాటిపాముల ప్రశాంత్ గౌడ్**

**సూర్య కామారెడ్డి**



గౌడ సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని జై గౌడ ఉద్యమం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు తాటిపాముల ప్రశాంత్ గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ నాయకత్వంలో జై గౌడ ఉద్యమం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడిగా బుధవారం నియాకవ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి లైసెన్సులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్దా గౌడ్ ,అన్నగోని నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1న పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

- యాసంగి పంటల సాగు కోసం నీటి విడుదల
- ఆయకట్టు రైతుల సమావేశంలో నిర్ణయం
- ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు

**సూర్య నాగిరెడ్డిపేట్**



యాసంగి సీజన్ పంటలు సాగు చేసేందుకు పోచారం ప్రాజెక్టు నీటిని నూతన సంవత్సరం జనవరి 1 వ తేదీ నాడు విడుదల చేయనున్నట్టు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో పోచారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు , మండల ప్రజా ప్రతినిధులందరి అభిప్రాయం మేరకు నూతన సంవత్సర దినోత్సవం జనవరి 1 న పోచారం ప్రాజెక్టు ద్వారా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా నీటిని విడుదల చేయడానికి నిర్ణయించినట్టు డీఈ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం రబీ సీజన్ కు గాను పోచారం ప్రాజెక్టు ద్వారా రబీ పంటల సాగు కోసం ఆయకట్టు పరిధిలోని నాగిరెడ్డిపేట మండలం ఏజోన్ కు సాగు నీటిని అందించనున్నట్టు ఆయన తెలిపారు. 5 విడతల వారిగా ప్రాజెక్టు ద్వారా నీటిని అందించ నున్నట్టు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా 15 రోజులు నీటిని విడుదల చేస్తూ, 15 రోజులు నీటిని నిలుపుదల చేస్తామని ఇలా ఐదు విడతలుగా నీటిని పంటల సాగుకోసం అందించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1.82 టీ ఎం సీ లు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 1.65 టీ ఎం సీ ల నీరు నిలువ ఉందని డీఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ రాజ్ దాస్, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, విఠల్ రెడ్డి, లక్ష్మణ్ ఠాగూర్, కిష్టయ్య, ఇమామ్, ఫారూక్ , గులాం, గోపాల్ , ఏఈ అక్షయ్, సిబ్బంది యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలి

## - కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి,**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రెండు ట్రాఫిక్ ద్విచక్ర వాహనాలను ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలకు అత్యవసరంగా ఇబ్బంది ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కామారెడ్డి పట్టణము విస్తరిస్తున్న కారణంగా, నేరాలను అదుపు చేయుటకుజిల్లా ఎస్పీ ఆదేశా ల మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటార్ సైకిల్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్, స్నేహపురి కాలనీ, శ్రీరామ్ నగర్, వివేకానంద కాలనీ, శ్రీనివాస్ నగర్, కాలనీలను కలుపుకొని ఒక బ్లాకోట్ల్ రెండు షిఫ్ట్ లు 24 గంటలు అందుబాటులో ఉండేట్లుగా ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న ముఖ్యమైన చౌరస్తాలలో ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు , అశోక్ నగర్ ఎక్స్ రోడ్, నిజాంసాగర్ ఎక్స్ రోడ్, పాత బస్టాండ్, రామారెడ్డి చౌరస్తా, సుభాష్ రోడ్డు నందు ట్రాఫిక్ నీ క్రమబద్ధీకరించేందుకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రజలందరూ పోలీసు సేవలను వినియోగించుకోవాలని, తెలిపారు. పోలీస్ వారికి విధి నిర్వహణలో తప్పనిసరిగా సహకరించాలని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

---

# చోరీ కేసులో వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఎస్సై

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. బొజ్జ మహేష్ సమాచారం ప్రకారం, ఎల్లారెడ్డి మండల కేంద్రంలో డిసెంబర్ 16న మహమ్మద్ ఫరూక్ అహ్మద్ తన ఇంటి ముందు ఉన్న గోదాం నుంచి సుమారు రూ. 50,000 విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు దొంగలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో ఎస్సై బోజ్జా మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ఫరూక్ అహ్మద్ గోదాం నుంచి వస్తువులు దొంగతనానికి పాల్పడిన నిందితుడు నాగరాజు అని నిర్ధారించారు. అతన్ని అరెస్టు చేసి, విచారణ పూర్తయ్యాక ఎల్లారెడ్డి కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించారు.విచారణలో, నాగరాజు గత నెలలో ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ భవన్లో మహమ్మద్ అబ్దుల్ ఘనీకి చెందిన బిర్యానీ సెంటర్ షట్టర్ సహా ఇతర దుకాణాల షట్టర్లను లేపి దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి దొంగతనానికి పాల్పడిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

---

# కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను ఘనంగా సన్మానం చేసిన మున్సిపల్ చైర్మన్ పెద్ద శ్రీకాంత్, కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా.

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి నీ ఘనంగా సన్మానించిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , నీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా ఘనంగా సన్మానించారు కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి ఎల్లారెడ్డి గ్రంథాలయానికి వచ్చిన సందర్భంగా వారికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పిఎసిఎస్ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు లింగం, ముజీబ్ ,సీనియర్ నాయకులు రఫీక్, మాజీ జెడ్పిటిసి గాయాజుద్దీన్ ,మహేష్లి మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


---

# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి


## - గ్రాడ్యుయేట్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ


## - 9రోజు నిరసన దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి

**సూర్య కామారెడ్డి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టవద్దత కల్పించాలని గ్రాడ్యుయేట్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం కామారెడ్డిలో సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారని వారిని రెగ్యులరైస్ చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలని వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. 2023లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.





---

# నేడే రెంజల్ లో సంత(అంగడి)

**సూర్య రెంజల్ న్యూస్**



నేడే మండల కేంద్రంలో గురువారం సంత (అంగడి) ను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ప్రతి గురువారం సంత(అంగడి) ను ఏర్పాటు చేపట్టారు. 19వ తేదీ గురువారం రోజున సంత (అంగడి) ప్రారంభించడం జరుగుతుందన్నారు. సంతను నిర్వహించినట్లయితే గ్రామ అభివృద్ధి చెందడానికై సంత ను ఏర్పాటు చేయటం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. అవకాశాన్ని గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వసతి గృహాల్లోని కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో ఉదయం లేవగానే కాలకృత్యాలు తీర్చుకునేందుకు నీరు లేక బకెట్లు పట్టుకొని బయటకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఎల్లారెడ్డి బీసీ బాలికల వసతి గృహంలో వారం రోజులుగా భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. చల్లని చలిలో బకెట్లు తీసుకొని ఎర్రమన్నుకుచ్చ ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. నీటి సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ట్యాంకర్ పంపినా నీరు సరిపోవడం లేదు. అధికారులు స్పందించి వసతి గృహంలో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

# సీఎం కప్ విజేతలను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం

**సూర్య, లింగంపేట్**



జిల్లాస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి బిందుజ ప్రథమ బహుమతి సాధించగా తృతీయ బహుమతి శరణ్య సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు పిడి సబిత, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యతలు తీసుకున్న ఒలింపిక్ సంఘ బాధ్యులను సన్మానించిన జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు

**సూర్య ఇందూరు**

బుధవారం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియం లోని ఒలింపిక్ భవనం లో నూతనంగా ఎంపికయినా రాష్ట్ర ఒలింపిక్ సంఘము అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి మరియు కోశాధికారి సతీష్ గౌడ్ లను నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి పూల గుచ్చాము ఇచ్చి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శి ని మరియు కోశాధికారి ని సన్మానిచడం జరిగిందని, క్రీడాలా అభివృద్ధి కీ కృషి చేయాలని జిల్లా మరియు నియోజక వర్గ పరిధిలో అన్ని సౌకర్యాలతో స్టేడియయాలు నిర్మించాలని, జిల్లా కేంద్రాలలో కోచ్ లను భర్తీ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టర్ మైదానని తొందరగా నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లో క్రీడాలకు సరైన సౌకా ర్యలు లెక్కున్న అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారని, అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్,తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్,జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.